నినాదం
సోమవారం
16 ఫిబ్రవరి
2026
తెలంగాణ ప్రాంతీయం
నిఖార్సైన జర్నలిజం

# హర హర మహాదేవ.. శంభో శంకరా..!

**శివ నామస్మరణతో మార్మోగిన శైవక్షేత్రాలు.**

**భక్తుల సందర్శనతో పోటెత్తిన ఆలయాలు.**

**సంగమేశ్వరస్వామి ఆలయంలో కలెక్టర్ దంపతుల ప్రత్యేక పూజలు**





**పాలేరు ఫిబ్రవరి 15( నినాదం) :** హర హర మహాదేవ... శంభో శంకరా అంటూ శివాలయాలు భక్తుల శివ నామస్మ రణతో మార్మోగాయి. శనివారం అర్ధరాత్రి నుంచే శివాలయా లకు భక్తులు అధిక సంఖ్యలో తరలి వెళ్లారు. హిందూ సంప్రదాయంలో అత్యంత పవిత్రమైన పర్వదినంగా భావించే మహా శివరాత్రి సందర్భంగా దేవాలయాలు భక్తులతో కిటకిటలాడుతున్నాయి. శివాలయాల వద్ద తెల్లవారుజాము నుంచే భక్తుల రద్దీ పెరిగి, "ఓం నమఃశివాయ" అనే ఓంకారనాధంతో ఆ పరిసరాలు ఆధ్యాత్మికతలో భక్తుల పరవశంతో పరవళ్లు తొక్కుతున్నాయి. ఖమ్మం పట్టణానికి కూతవేటు దూరంలో తీర్థాల గ్రామంలో కొలువైయున్న శ్రీ శ్రీ శ్రీ సంగమేశ్వర స్వామి ఆలయం భక్తులతో కిట కిటలాడింది. అర్ధరాత్రి నుండే భక్తులు శివయ్యను దర్శించి భక్తి శ్రద్ధలతో పరవశించారు. ప్రత్యేక అభిషేకాలు, రుద్రపారాయణాలు, జాగరణ కార్యక్రమాలు ఘనంగా నిర్వహించారు. రాత్రంతా జాగరణ చేసి భగవంతుని కీర్తనలు పాడుతూ భక్తులు ఆధ్యాత్మిక మాధుర్యంలో మునిగిపోయారు.

**ఉపవాస దీక్షలు... ఆధ్యాత్మిక నిబద్ధత.**

భక్తులు నిష్ఠగా ఉపవాసం చేసి, బిల్వదళాలు సమర్పిస్తూ పరమేశ్వరుని అనుగ్రహం కోరుకున్నారు. "శివరాత్రి రోజున ఒక బిల్వదళం సమర్పించినా పుణ్యం అపారం" అనే నమ్మకంతో కుటుంబ సమేతంగా దేవాలయాలకు తరలివచ్చారు. కొందరు భక్తులు పాదయాత్రలు చేసి క్షేత్రాలకు చేరుకుని తమ భక్తిని చాటుకున్నారు. ఈసారి యువతలో కూడా శివరాత్రి పట్ల ప్రత్యేక ఆసక్తి కనిపించింది. సోషల్ మీడియా వేదికగా శివతత్వం, ఆధ్యాత్మిక సందేశాలు పంచుకుంటూ, సేవా కార్యక్రమాల్లో పాల్గొన్నారు. కొన్ని ప్రాంతాల్లో అన్నదాన కార్యక్రమాలు, నిర్వహించడం విశేషం. "శివరాత్రి రోజు శివుని దర్శనం లభిస్తే జీవితానికి శాంతి చేకూరుతుంది" అని భక్తులు భావిస్తున్నారు. కష్టకాలంలో శివుని స్మరణే ధైర్యం ఇస్తుందని వారు చెబుతున్నారు. ఆధ్యాత్మిక శక్తి, సామూహిక భక్తి---ఇవి రెండూ కలిసిన పర్వదినంగా మహా శివరాత్రి నిలిచింది. భక్తి, భజన, జాగరణల మధ్య మహా శివరాత్రి వేడుకలు రాష్ట్రవ్యాప్తంగా భక్తి ఉత్సాహంతో కొనసాగుతున్నాయి.

**కలెక్టర్ దంపతుల ప్రత్యేక పూజలు.**

ఆదివారం కలెక్టర్ అనుదీప్ దురిశెట్టి కుటుంబ సమేతం గా తీర్థాల శ్రీ శ్రీ శ్రీ సంగమేశ్వరస్వామి ఆలయాన్ని సందర్శించి ప్రత్యేక పూజలు నిర్వహించారు. ఆలయ నిర్వాహకులు కలెక్టర్ దంపతులకు వేదమంత్రోత్సరణలతో ఘన స్వాగతం పలికారు. గర్భగుడిలో కొలువుదీరిన పరమేశ్వరుడిని దర్శించుకొని. తెలంగాణ ప్రజలపై అనుగ్రహం చూపించాలని కోరుకున్నారు. ఆలయంలో భక్తుల సందర్శనకోసం చేసిన ఏర్పాట్లను పరిశీలంచారు. ఎలాంటి అవాంఛనీయ సంఘటనలు జరగకుండా కట్టుదిట్టమైన భద్రత చేపట్టాలని పోలీసు యంత్రాగాన్ని ఆదేశించారు. భక్తులకు 24 గంటలు వైద్య సదుపాయం అందుబాటులో ఉండాలని వైద్య సిబ్బందికి సూచించారు.ట్రాఫిక్ సమస్యలు తలెత్తకుండా ఎప్పటికప్పుడు నియంత్రించాలని ఆదేశించారు.

# కాంగ్రెస్ పార్టీలో చేరిన స్వతంత్ర కౌన్సిలర్



**కల్వకుర్తి, ఫిబ్రవరి 15 (నినాదం) :** మున్సిపల్ ఎన్నికల్లో స్వతంత్ర అభ్యర్థిగా విజయం సాధించిన కౌన్సిలర్ ఆదివారం కాంగ్రెస్ పార్టీ తీర్థం పుచ్చుకున్నారు. కల్వకుర్తి మున్సిపల్ ఎన్నికల్లో 8వ వార్డు స్వతంత్ర అభ్యర్థిగా బరిలో నిలిచి గెలుపొందిన కోడెల లలిత గణేష్ లను స్థానిక ఎమ్మెల్యే కసిరెడ్డి నారాయణరెడ్డి వారికి కాంగ్రెస్ పార్టీ కండువాలు కప్పి పార్టీలోకి ఆహ్వానించారు. ఈసందర్బంగా మాట్లాడుతూ క్షేత్రస్థాయిలో ప్రజలకు మెరుగైన సేవలందించేందుకు, ప్రభుత్వ అభివృద్ధి సంక్షేమ పథకాలకు ఆకర్షితులమై కాంగ్రెస్ పార్టీలో చేరినట్లు వారు తెలిపారు. ఎమ్మెల్యే మాట్లాడుతూ ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి ఆధ్వర్యంలో రాష్ట్రంలో జరుగుతున్న అభివృద్ధి, సంక్షేమ పథకాల పట్ల ఆకర్షితులై లలిత గణేష్ కాంగ్రెస్ పార్టీలో చేరడం అభినందనీయమన్నారు. ఈ కార్యక్రమంలో మాజీ సర్పంచ్ బృంగి ఆనంద్ కుమార్, వెల్దండ మాజీ సర్పంచ్ భూపతి రెడ్డి, మార్కెట్ కమిటీ చైర్మన్ సంజీవ్ యాదవ్, వెల్దండ సర్పంచ్ మట్ట వెంకటయ్య గౌడ్ , కాంగ్రెస్ పార్టీ నాయకులు అలీ తదితరులు పాల్గొన్నారు.

# మూడు చెక్కలపల్లిలో ఘనంగా శ్రీ సంత్ సేవాలాల్ మహారాజ్ జయంతి

**సమానత్వం -- సేవాభావమే మన జీవిత ధ్యేయం**

**: సర్పంచ్ సపావట్ కవిత దేవు నాయక్**



**నల్లబెల్లి, ఫిబ్రవరి 15 (నినాదం):** వరంగల్ జిల్లా నల్లబెల్లి మండలంలో మూడు చెక్కలపల్లి గ్రామపంచాయతీ ఆవరణలో సంత్ సేవాలాల్ మహారాజ్ 287వ జయంతి వేడుకలు అత్యంత ఘనంగా నిర్వహించారు. గ్రామ ప్రజలు, పెద్దలు, యువకులు పెద్ద సంఖ్యలో హాజరై మహారాజ్ చిత్రపటానికి పూలమాలలు సమర్పించినివాళు లర్పించారు. ఈ సందర్భంగా సర్పంచ్ సపావట్ కవిత దేవు నాయక్ మాట్లాడుతూ, సేవాలాల్ మహారాజ్ ఆశయాలు సమాజానికి మార్గదర్శకాలని పేర్కొన్నారు. సమానత్వం, నీతి, సేవాభావం, సమాజ సంక్షేమం వంటి విలువలను ఆయన జీవితాంతం ప్రచారం చేశారని తెలిపారు. యువత చూపిన మార్గంలో నడుస్తూ సమాజాభివృద్ధికి కృషి చేయాలని పిలుపునిచ్చారు. ఉప సర్పంచ్ ఇస్లావత్ స్వరూప మాట్లాడుతూ, సేవాలాల్ మహారాజ్ బోధనలు నేటి తరానికి ఎంతో అవసరమని పేర్కొన్నారు. గ్రామ సేవాలాల్ మహారాజ్ కమిటీ అధ్యక్షులు సపావట్ హుస్సేన్, ఉపాధ్యక్షులు భూఖ్య యాకూబ్ మాట్లాడుతూ మహారాజ్ సేవలను స్మరించుకున్నారు. ఈ కార్యక్రమంలో గ్రామ పెద్దలు మంగున, భక్ష, భోజ్య, రమేష్, వెంకన్న, యాకూబ్, శ్రీను, లక్ష్మణ్, నరసింహా, సోములు తదితరులు పాల్గొన్నారు. యువకులు నవీన్, దినేష్, నితిన్ తదితరులు కార్యక్రమ నిర్వహణలో చురుకుగా పాల్గొన్నారు.గ్రామంలో జయంతి సందర్భంగా సాంస్కృతిక కార్యక్రమాలు, భజనలు నిర్వహించి మహారాజ్ ఆశయాలను ప్రజలకు వివరిస్తూ చైతన్యం కలిగించారు. కార్యక్రమం అనంతరం అన్నదానం నిర్వహించారు.

# ముమ్మడి జయలక్ష్మి నగేష్‌లకు ఘన సన్మానం



**నాగర్ కర్నూల్ ప్రతినిధి ఫిబ్రవరి 15 (నినాదం) :** నాగర్ కర్నూల్ జిల్లా కేంద్రంలోని 12వ వార్డులో గెలుపొందిన ముమ్మడి జయలక్ష్మి నగేష్ (టింకు) లను వారి మిత్రబృందం ఆదివారం ఘనంగా సన్మానించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ. మున్సిపల్ ఎన్నికల్లో భాగంగా నాగర్ కర్నూల్ జిల్లా కేంద్రంలోని 12వ వార్డులో నువ్వా నేనా అనే గట్టి పోటీ మధ్య అ వార్డు ప్రజలు. తమ చిన్ననాటి మిత్రుని సతీమణి ముమ్మడి జయలక్ష్మి ని మున్సిపల్ ఎన్నికల్లో గెలిపించడం పట్ల ఆనందం వ్యక్తం చేశారు. నమ్మి గెలిపించిన వార్డు ప్రజల సమస్యలను పరిష్కరిస్తూ రాబోయే రోజుల్లో మరిన్ని విజయాలు తమ సొంతం చేసుకోవాలని వారు ఆకాంక్షించారు. ఈ కార్యక్రమంలో వెన్నం శ్రీరామ్, రాసోజు సురేందర్. గడ్డంపల్లి రవీందర్ రెడ్డి. గన్నోజు భాస్కరచారీ బండారు వెంకటేష్ గౌడ్.కంచర్ల శ్యామ్ సుందర్ పాల్గొన్నారు.

# శివాలయాల్లో భక్తుల సందడి, తెల్లవారుజాము నుంచే ప్రత్యేక పూజలు

**శివాలయాల్లో రాత్రంతా జాగరణ..**

**భారీగా తరలివచ్చిన భక్తజనం.**





**నల్లబెల్లి, ఫిబ్రవరి 15 (నినాదం):** వరంగల్ జిల్లాలోని నల్లబెల్లి మండలంలో మహాశివరాత్రి వేడుకలు అత్యంత వైభవంగా నిర్వహించబడ్డాయి. ఓం నమఃశివాయ నినాదాలతో మండలంలోని శివాలయాలు మారుమోగాయి. తెల్లవారుజాము నుంచే భక్తులు ఆలయాలకు చేరుకుని ప్రత్యేక పూజల్లో పాల్గొన్నారు.మండల కేంద్రంలోని శ్రీ రాజరాజేశ్వర స్వామి ఆలయంలో ప్రధాన పూజారి పెండోట మురళి ఆధ్వర్యంలో రుద్రాభిషేకాలు, మహాన్యాస పూర్వక ఏకాదశ రుద్రాభిషేకాలు, అర్చనలు నిర్వహించారు. పాలు, తేనె, నెయ్యి, కొబ్బరినీరు వంటి పవిత్ర ద్రవ్యాలతో స్వామివారికి మహాభిషేకం చేశారు. మహిళలు దీపారాధనలు నిర్వహించగా, శివాలయం కమిటీ మెంబర్స్ గ్రామస్తులు పెద్ద సంఖ్యలో యువత భజన కార్యక్రమాల్లో పాల్గొన్నారు. ఆలయం విద్యుత్ దీపాలతో కాంతులీనింది,గుండ్ల పహాడ్ గ్రామంలోని పురాతన శ్రీ రాజరాజేశ్వర స్వామి ఆలయంలో ప్రధాన పూజారి శివశ్రీ బెలిగిని మఠం రాజా కోటయ్య స్వామి ఆధ్వర్యంలో ఉదయం 5.30 గంటల నుంచే అభిషేకాలు ప్రారంభమయ్యాయి. వేదపండితులు వేదమంత్రాల నడుమ పూజలు నిర్వహించగా, ఆలయ కమిటీ సభ్యులు గ్రామస్తులు భక్తులకు అన్నదానం, తీర్థప్రసాదం పంపిణీ చేశారు. ఆలయం సంప్రదాయ అలంకరణలతో ప్రత్యేక ఆకర్షణగా నిలిచింది. గోవిందపురం గ్రామంలోని పురాతన శివాలయం ఆలయంలో ప్రధాన అర్చకులు శివప్రసాద్ ఆధ్వర్యంలో ప్రత్యేక పూజలు నిర్వహించారు. భక్తులు పెద్ద సంఖ్యలో పాల్గొని శివలింగానికి అభిషేకాలు చేసి మొక్కులు తీర్చుకున్నారు. చుట్టుపక్కల గ్రామాల నుంచి అధిక సంఖ్యలో భక్తులు,గ్రామ యువకులు తాగునీరు, పార్కింగ్ వంటి, సదుపాయాలు ఏర్పాటు చేసి సేవలు అందించారు. మండలంలోని పలు దేవాలయాల్లో రాత్రంతా జాగరణ, భజన, కీర్తన కార్యక్రమాలు నిర్వహించబడ్డాయి. పోలీసు శాఖ ఆధ్వర్యంలో ఎస్ఐ గోవర్ధన్ పర్యవేక్షణలో భద్రతా ఏర్పాట్లు కట్టుదిట్టంగా చేపట్టారు. గ్రామ పెద్దలు, ఆలయ కమిటీ సభ్యులు సమన్వయంతో కార్యక్రమాలు విజయవంతంగా నిర్వహించారు.మొత్తంగా నల్లబెల్లి మండలంలో మహాశివరాత్రి వేడుకలు భక్తి పరవశంలో, శాంతి వాతావరణంలో ఘనంగా కొనసాగాయి.

# బాలబ్రహ్మేశ్వర స్వామివారిని దర్శించుకున్న అలంపూర్ ఎమ్మెల్యే విజయుడు



**గద్వాల ప్రతినిధి ఫిబ్రవరి 15(నినాదం) :** మహాశివరాత్రి సందర్భంగా, అలంపూర్‌లో తుంగభద్ర నది ఒడ్డున వెలసిన జోగులాంబ అమ్మవారి అష్టాదశ శక్తిపీఠాలలో ఐదవ శక్తిపీఠం అమ్మవారి ఆలయ ప్రాంగణంలో బాల బ్రహ్మేశ్వర స్వామివారిని ఆదివారం ఎమ్మెల్యే విజయుడు స్వామివారిని దర్శించుకొని ప్రత్యేక పూజలు నిర్వహించి తీర్థ ప్రసాదాలు స్వీకరిం చారు. ఈ సందర్భంగా మాట్లాడిన ఎమ్మెల్యే మహాశివరాత్రి ఆదివారం కావడం విశేషం. ఈ పవిత్ర పర్వదినం సందర్భంగా అలంపూర్ నియోజకవర్గ ప్రజలు కుటుంబ సభ్యులతో సమేతం వచ్చి భక్తులు స్వామివారిని దర్శించుకోవాలి. అప్పుడు స్వామివారి అనుగ్రహం, ఆశీస్సులు మీ మీ కుటుంబాలపై ఎల్లవేళలా నిలిచి ఉంటాయి" అని తెలిపారు.ఈ కార్యక్రమంలో బీఆర్ఎస్ పార్టీ నాయకులు, శ్రేణులు, కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.

# నందిగామలో విషాదం

**బీఆర్ఎస్ నాయకుడు గుగులోతు రఘు**


**కుమార్తె సంధ్యారాణి మృతి .. ఘనంగా అంతిమయాత్ర**






**నల్లబెల్లి, ఫిబ్రవరి 15 (నినాదం):** వరంగల్ జిల్లా నల్లబెల్లి మండలం నంది గామ గ్రామానికి చెందిన బీఆర్ఎస్ పార్టీ నాయకుడు గుగులోతు రఘు కుమార్తె గుగులోతు సంధ్యారాణి హైదరాబాద్‌లో అనారోగ్యంతో చికిత్స పొందుతూ శని వారం కన్నుమూశారు. ఆమె మృతి వార్త గ్రామంలో తీవ్ర విషాదాన్ని నింపింది. కుటుంబ సభ్యులు, బంధుమిత్రులు, పార్టీ నాయకులు దుఃఖంలో మునిగిపోయారు. ఆదివారం నందిగామ గ్రామంలో ఆమె భౌతిక దేహానికి గ్రామ ప్రజలు, పార్టీ శ్రేణులు భారీ సంఖ్యలో చేరుకుని పూలమాలలు వేసి నివాళులు అర్పించారు. అనంతరం అంతిమయాత్రను ఘనంగా నిర్వహించారు. గ్రామ ప్రధాన వీధుల గుండా సాగిన ఈ యాత్రలో ప్రజలు స్వచ్ఛందంగా పాల్గొని తమ సంతాపాన్ని తెలియజేశారు. బీఆర్ఎస్ మండల పార్టీ అధ్యక్షుడు డాక్టర్ బానోతు సారంగపాణి సంఘటనపై తీవ్ర దిగ్భ్రాంతి వ్యక్తం చేశారు. సంధ్యారాణి మృతి గ్రామానికి తీరని లోటని పేర్కొన్నారు. ఆమె కుటుంబ సభ్యులకు ప్రగాఢ సానుభూతి తెలిపారు. మాజీ ప్యాక్స్ చైర్మన్ చెట్టుపల్లి మురళీధర్ మాట్లాడుతూ కుటుంబానికి ధైర్యం కలగాలని ఆకాంక్షించారు. ఈ అంతిమయాత్రలో గ్రామ పార్టీ అధ్యక్షుడు గండు శ్రీధర్, ఉప సర్పంచ్ మేడిపల్లి శంకరయ్య, మాజీ ఎంపీటీసీ గుగులోతు సారయ్య, మాజీ గ్రామ పార్టీ అధ్యక్షుడు కందికొండ రాములు, మాజీ గ్రామ కోఆర్డినేటర్ జంగిలి వెంకట్ రాజు, గాజులపాటి బిక్షపతి, గాజులపాటి కిషన్, జంగిలి రాజు, జంగిలి శంకరయ్య, మేడిపల్లి సదయ్య, దుదురి రవి, కానుగంటి సుమన్, మోర్తాల లింగ మూర్తి, దూడల రాజేష్ తదితరులు పాల్గొన్నారు. మండల, గ్రామ పార్టీ నాయకులు, బంధుమిత్రులు, శ్రేయోభిలాషులు పెద్ద ఎత్తున హాజరై నివాళుల,అర్పించారు. సంధ్యారాణి మృతి పట్ల గ్రామ ప్రజలు తీవ్ర ఆవేదన వ్యక్తం చేస్తూ, ఆమె ఆత్మకు శాంతి చేకూరాలని ప్రార్థించారు. కుటుంబ సభ్యులకు ఈ క్లిష్ట సమయంలో ధైర్యం కలగాలని ఆకాంక్షించారు.

# దాసరి వెంకటయ్య మృతి బాధాకరం



**చింతపల్లి, ఫిబ్రవరి 15 (నినాదం) :** మండలంలోనినెల్వాలపల్లి గ్రామానికి చెందిన దాసరి వెంకటయ్య అకాల మృతి బాధాకరమని నల్లగొండ జిల్లా బిఆర్ఎస్ పార్టీ అధ్యక్షులు, దేవరకొండ మాజీ శాసనసభ్యులు రమావత్ రవీంద్ర కుమార్ అన్నారు.ఆదివారం నెల్వాలపల్లి గ్రామంలో దాసరి వెంకటయ్య మృతదేహానికి పూల మాల వేసి నివాళులు అర్పించారు.అనంతరం కుటుంబ సభ్యులను పరామర్శించారు.ఆయన వెంట మండల బిఆర్ఎస్ పార్టీ అధ్యక్షులు దొంతం చంద్రశేఖర్ రెడ్డి,మాజీ సర్పంచ్ గున్రెడ్డి శ్రీనివాస్ రెడ్డి, మండల బిఆర్ఎస్ రైతు విభాగం అధ్యక్షులు మర్రు రామారావు,దేన్యతండ గ్రామ సర్పంచ్ రమావత్ కొండల్ నాయక్, గ్రామ మాజీ ఉప సర్పంచ్ పొలగోని శారద వినోద్ గౌడ్,బిఆర్ఎస్ పార్టీ నాయకులు కదారి మల్లయ్య,సిమర్ల శ్రీను యాదవ్,యం.డి.ఖాలేద్,రమావత్ మాంత్య నాయక్,రెడ్డి పరమేష్,ఉడుత శంకరయ్య,బిఆర్ఎస్ పార్టీ నాయకులు కార్యకర్తలు తదితరులున్నారు.

# మునుగోడులో వాలీబాల్ పోటీల్లో గెలుపొందిన విజేతలకు బహుమతులు





**మునుగోడు, ఫిబ్రవరి 15 (నినాదం):** మహా శివరాత్రి పండుగ సందర్భంగా మునుగోడు మండల కేంద్రంలోని హై స్కూల్ లో వాలీబాల్ టోర్నమెంట్ నిర్వహించడం జరిగింది. ఈ టోర్న మెంట్ లో మునుగోడు టౌన్ లక్ష్మీదేవి గూడెం లయన్స్ టీమ్ ఫస్ట్ ప్రైజ్ గెలుపొందడం జరిగింది. వీరికి మొదటి బహుమతిగా షీల్డ్ మరియు రూ.10,000/- వేల రూపాయలు, అలాగే ద్వితీయ బహుమతీగా గెలుపొందిన మునుగోడు టైటాన్స్ టీమ్ కు షీల్డ్ మరియు రూ.7,000/-వేల రూపాయలు నగదును అందజేశారు మునుగోడు గ్రామ సర్పంచ్ పాలకూరి రమాదేవి నరసింహ గౌడ్, మరియు టి.పిసిసి మాజీ అధికార ప్రతినిధి నారబోయిన రవి ముదిరాజు, మునుగోడు గ్రామ మాజీ ఉపసర్పంచ్ పాల్వాయి జూనియర్ గోవర్ధన్ రెడ్డి. ఈ సందర్భంగా సర్పంచ్ పాలకూరి రమాదేవి, నారబోయిన రవి కలిసి వాలీబాల్ పోటీల్లో గెలుపొందిన విజేతలను అభినందించారు. అనంతరం వారు మాట్లాడుతూ, రానున్న రోజుల్లో మునుగోడు క్రీడాకారులు జిల్లా, రాష్ట్ర స్థాయి వరకు అన్ని క్రీడలలో రాణించాలని కోరారు. ఎల్లప్పుడు క్రీడాకారులకు తమ వంతుగా సహాయ సహకారాలు అందిస్తామని తెలిపారు. క్రీడల నిర్వహణకు దాతలుగా నిలిచిన వారికి శాలువాలతో సన్మానించారు క్రీడాకారులు.

# గిరిజనుల ఆరాధ్య దైవం సంతు సేవాలాల్ మహారాజ్

**ఐక్యత ఫౌండేషన్ చైర్మన్, టాస్క్**


**సిఓఓ సుంకిరెడ్డి రాఘవేందర్ రెడ్డి**





**కల్వకుర్తి, ఫిబ్రవరి 15 (నినాదం) :** గిరిజనుల ఆరాధ దైవం సంతు సేవాలాల్ మహారాజ్ అని ఐక్యత ఫౌండేషన్ చైర్మన్ టాస్క్ సిఓఓ సుంకిరెడ్డి రాఘవేందర్ రెడ్డి అన్నారు. ఆదివారం కల్వకుర్తి నియోజకవర్గంలోని ఆమనగల్లు వెల్దండ మండలాలలో శ్రీ సంత్ సేవలాల్ మహారాజ్ 287వ జయంతిని వేడుకలను ఘనంగా నిర్వహించారు.ఈ వేడుకలలో ఐక్యత ఫౌండేషన్ చైర్మన్,కాంగ్రెస్ పార్టీ రాష్ట్రనాయకులు, టాస్క్ సి ఓ ఓ సుంకిరెడ్డి రాఘవేందర్ రెడ్డి పాల్గొని,సేవాలాల్ మహారాజ్ విగ్రహానికి పూలమాల వేసి ఘనంగా నివాళులు అర్పించారు. ఈ సందర్భంగా సుంకిరెడ్డి మాట్లాడుతూ సేవాలాల్ మహారాజ్ గిరిజనుల ఆరాధ్య దైవమని, సమానత్వం, సేవాభావం,ధర్మం వంటి గొప్ప విలువలను సమాజానికి అందించిన మహనీయుడని కొనియాడారు. బలహీన వర్గాల అభ్యున్నతికి ఆయన చూపిన మార్గం నేటికీ ప్రేరణనిస్తోందని పేర్కొన్నారు, నేటియువత సేవాలాల్ మహారాజ్ బోధనలను ఆచరణలో పెట్టి సమాజ సేవలో ముందుండాలని ఈ సందర్భంగా తెలియజేశారు.ఈ కార్యక్రమంలో ప్రజాప్రతినిధులతో పాటు, ఆయా మండలాల గిరిజన సంఘాల నాయకులు, సేవాలాల్ మహారాజ్ జయంతి నిర్వహణ సభ్యులతో పాటు గిరిజన సోదర,సోదరీమణులు పెద్ద ఎత్తున పాల్గొన్నారు.

# అంగరంగ వైభవంగా శ్రీ పోతులూరి వీర బ్రహ్మేంద్ర స్వామి కళ్యాణం



**చింతపల్లి, ఫిబ్రవరి 15 (నినాదం) :** మండలంలోని కుర్మపల్లి గ్రామంలో కొలువుదీరిన జగజ్జనని శ్రీ కాళికాదేవి మాత ఆలయ ప్రాంగణంలో శ్రీ గోవిందమాంబ సమేత శ్రీ పోతులూరి వీరబ్రహ్మేంద్రస్వామి వారి కళ్యాణ మహోత్సవాన్ని ఆలయ కమిటీ ఆధ్వర్యంలో ఆదివారం అత్యంత వైభవంగా నిర్వహించారు. ఈ సందర్భంగా స్వామి వారి కళ్యాణ మండపాన్ని వివిధ రకాల పూలతో, విద్యుత్ దీపాలతో, ఎంతో సుందరంగా అలంకరించారు. వేద పండితుల మంత్రోచ్ఛారణలు, మేళ తాళాల మధ్య అశేష భక్తజనం కనులారా వీక్షిస్తుండగా స్వామి వారి కళ్యాణ మహోత్సవాన్ని అంగరంగ వైభవంగా నిర్వహించారు. ఆలయ కమిటీ చైర్మన్ డాక్టర్ ముంజంపల్లి విద్యాధర చారి ఆధ్వర్యంలో నిర్వహించిన స్వామి వారి కల్యాణ మహోత్సవంలో ముంజంపల్లి సత్యనారాయణ, జంగమ్మ దంపతులు, దార్ల అమృతం, లీలావతి దంపతులు, కమిటీ సభ్యులు, భక్తులు తదితరులు పాల్గొన్నారు.

# మల్లారంలో ఘనంగా మహా శివరాత్రి వేడుకలు

**మల్హార్ ఫిబ్రవరి 15 (నినాదం):** మల్హార్ మండలం లోని మల్లారం గ్రామంలో శివ పంచాయతన సహిత భక్త ఆంజనేయస్వామి దేవాలయంలో శివరాత్రి సందర్భంగా పూజలు ఘనంగా నిర్వహించారు జాగరణ, భజనలు, పాటలు, నృత్యాలు వంటి కార్యక్రమాలు నిర్వహించారు. భక్తులు శివరాత్రి రోజున ఉపవాసం ఉండి, స్వామిని దర్శించుకుని, ఆశీర్వాదం పొందారు. ఆలయంలో ప్రత్యేకంగా పూజలు నిర్వహించారు ఈ కార్యక్రమంలో సర్పంచ్ మేకల రాజయ్య, ఆలయ చైర్మన్ కోట సమ్మయ్య, భజన భక్తులు మహిళలు గ్రామ ప్రజలు తదితరులు పాల్గొన్నారు

